హఠాత్తుగా ఏదోవచ్చి తలమీద పడటంతో చకచకా నడుస్తున్న వేణు చటుక్కున ఆగిపోయాడు....

చిన్నసైజు స్టీలు నేతిగిన్నె తలకు తగిలి తుళ్ళి పడింది సమీపంలో.

కోపంగా తలపైకెత్తి ఏదో అనబోయి ఆగిపోయాడతను....

ఏడు సంవత్సరాలు కూడ సరిగ్గా నిండని "ప్రెటీ చైల్డ్..బట్.." అంటుంటే దుఃఖం ఆమెను కమ్మేసి, అతను నిశ్శబ్దంగా మెట్లుదిగి వెళ్ళిన వైనం కూడా గుర్తించ నివ్వలేదు.....

పాపపుట్టిన వెంటనే తమకేం తెలీదు." "ఎంతందంగా ఉందో! అచ్చం నీలాగే ఉంది." తన భర్త జయరాం అపురూపంగా అంటుంటే నిజంగా గర్వపడింది తను.

టం కూడా ఎంతో కష్టమవుతుంది.

అందుకే..తనూ జయరాం ఫ్రెండ్స్ సర్కిల్ పెంచుకోకుండా, పాప తోటిదే లోకంగా బ్రతుకుతున్నారు.

పిచ్చిపాప!

పెద్దదయితే దీని భవిష్యత్తేమిటి? ఆడపిల్ల. అందమైనది. ప్రకృతిసహజంగా ఎదుగుతుంది. తలుచుకుంటే భయమేస్తుంది.

# మాతృదేవోభవ

## ఆమూరి సావిత్రి

పాప మేడమీదనుంచి వేణుని చూసి పకపకా నవ్వుతోంది. బ్లూఫ్రాక్...పెద్ద పెద్ద కళ్ళు... ఉంగరాల జుట్టుతో తెల్లగా బొద్దుగా ఉండి ముద్దొస్తోంది...

ఒంగి, గిన్నెతీసుకుని అప్రయత్నంగా మేడ, మెట్లెక్కాడు వేణు.

"సారీ అండీ. పాపకు తెలీదు." నొచ్చుకుంటూ అన్నది పాపతల్లి జ్యోత్స్న.

"పర్లేదులెండి. చిన్నపిల్లగదా." అంటుంటే కాళ్ళతో దబదబా శబ్దం చేస్తూ వచ్చి నవ్వింది పాప. అంతసమీపంగా పాపను చూసి ఉలిక్కి పడ్డాడు వేణు.

పాప నడకలో, నవ్వులోఏదో అసహజత్వం! తెల్లబోయి జ్యోత్స్న వేపు చూశాడు.

ఏదో చెప్పాలి. ఒద్దు అనే భావం ఆమె ముఖంలో పెనుగులాడుతోంది. ఆమె పచ్చని ముఖంలో విషాదం...పెద్ద పెద్ద కళ్ళలో ఊరుతున్న నీళ్ళు...అదుర్ఘుతున్న పెదవులు.

"పాపకు.." సందిగ్ధంగా ఆగిపోయాడు వేణు.

"పిచ్చి."

చిక్కని చీకటి...ఉరుముచప్పుడు, మెరుపుకాంతితో ఫెళ్ళున చీలినట్లు ఆ రెండక్షరాలూ అతనిలోకి దూసుకుపోయాయి.

"ప్రెటీ ఛెయిల్డ్!" అస్పష్టంగా గొణిగాడు.

క్రమక్రమంగా తెలిసింది పాపపిచ్చిదని.

అలా అని ఎవర్నీ గిల్లీ కొట్టీ బాధించదు. నోటితో ఏవో శబ్దాలు చేస్తుంది. మాట స్పష్టంగా ఉండదు. నడుస్తున్నప్పుడు కాళ్ళు నేలకేసిబాది, విపరీతమైన శబ్దం చేస్తుంది. నవ్వినా అంతే. ప్రతి పనిలోనూ అసహజమే.

జయరాంని, తనని బాగా గుర్తిస్తుంది. అతను రాగానే ఎగిరిమీదపడి పెద్దగా నవ్వుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేస్తుంది.

కానీ.. ఒక్క సెకను కూడా ఖాళీగా ఉండదు. అన్నీ పారబోసి, పాడు చేసి, ఇల్లంతా గందరగోళం చేస్తుంది. ఊపిరి సలుపుకోనివ్వదు.

ఆ వేగాన్నెవరూ అందుకోలేరు.

ఇంటికెవరైనా వస్తే..వాళ్ళకు కాఫీ ఇవ్వ

> **ఇంకెప్పుడైనా**
>
> **ఇప్పుడు మనను పాలించేవి**
> **ధనం—చౌర్జన్యమే.**
> **ఇంకెప్పుడైనా**
> **వాటి మెడలు విరిచేవాడు**
> **సామాన్యుడైన శ్రామికుడే !**
>
> **—నిఖిల్**

తను మానేజ్ చెయ్యగలదా? వయసుకు మించిన పర్సనాలిటీతో బలంగా ఆరోగ్యంగా ఉంటుందది.

తను కష్టపడి నేర్పితే...మూడ్ వచ్చినప్పుడు అమ్మ...అమ్మ...అమ్మ అంటుంది పాప. ఆ అనటం సహజమైన ప్రేరణగారాదు. అతివేగంగా అనేస్తుంది. సంతోషం కలిగినా, బాధ కలిగినా ఆ శబ్దం ఉచ్చరిస్తుంది. అంతే గానీ...తనను చూసి అమ్మా అనటం రాదు...

దడ దడమని శబ్దం చేస్తూ పాప పెద్ద గొడవ చేస్తుంటే ఆలోచనల్లో నుంచి బయట పడింది జ్యోత్స్న.

జయరాం వచ్చాడు. అతన్ని చూసి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తోందది.

చేతిలో ఉన్న డైరీ, ఫైల్స్ జ్యోత్స్న కందించి పాప నెత్తుకున్నాడు జయరాం. పాప కాళ్ళు అతని నడుమును దాటి, కిందికి వేలాడుతున్నాయి... తనూ, జయరాం తప్ప, ఈ పాపను ఎవరూ ఎత్తుకోలేరు. అందుకే..ఎంత డబ్బాశ పెట్టినా, దీని సంరక్షణలో సాయం చెయ్యటానికెవరూ రారు. వచ్చినా నిలవరు. దీని వేగాన్ని తట్టుకోలేక పారిపోతారు....

"సినిమాకెడదాం జ్యోతీ. త్వరగా రెడీ అవు. హాలుకు ఫోన్ చేసి చెప్పాను" అన్నాడు

"సినిమాకా..ఇప్పుడా!" అన్నది జ్యోత్స్న.

తాము సినిమాకు వెళ్ళటం కూడా అరుదే.

"ఫర్లేదు. పాపను నేను రెడీ చేస్తాను. నువ్వు త్వరగా కానీ."

"ఏం సినిమా?"

"ఆనందభైరవి."

జ్యోత్స్న ముఖంలో వెలుగును గుర్తించి "అందుకే నీకు చెప్పకుండానే ఫిక్స్ చేశాను. "నవ్వుతూ అన్నాడతను.

టీ పెట్టి అతనికిచ్చి తను తయారై వచ్చేసరికి, పాపకు ఫ్రాక్ తొడుగుతున్నాడు జయరాం. అది తొడిగించుకోకుండా గొడవ చేస్తోంది.

"ఇలా ఇవ్వండి." అంటూ ఫ్రాక్ వేసి, తల దువ్వింది, జ్యోత్స్న......

ఆనందభైరవి!

తనకెంతో ఇష్టమైన పిక్చర్! కథలో లీనమై చూస్తోంది జ్యోత్స్న.



ఒక మంచి సినిమా చూస్తున్నాననే అనుభూతి ఆమె ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది.

ఒక అరగంట గడిచిందో లేదో... పాప గోల ప్రారంభించింది. రానురానూ ఆ పిల్ల చేసే శబ్దాలు అధికమవసాగాయి...

ముందువరసలో వాళ్ళు వెనక్కి, పక్కన

కూచున్నవాళ్ళు మెడతిప్పి తమ మొహాల్లోకి అసహనంగా చూస్తుండటంతో పాప ని తీసుకుని బయటకెళ్ళాడు జయరాం.

జ్యోత్స్న కాన్సన్ట్రేషన్ చెదిరి పోతోంది. కొంచం సేపయ్యాక లోపలి కొచ్చిన జయరాంని చూసి "నిద్రపోయిందా?" అన్న దామె ఆత్రంగా. "లేదు" అంటూ కుర్చీలో కుర్చున్నాడు జయరాం. రివ్వున తలతిప్పి చూస్తూ అతని చేతుల్లోనుంచి కిందకి జారింది పాప...

మళ్ళీ బయటకెళ్ళాడతను. ఆ అవస్థ చూడలేక తనూ లేచి బయట కొచ్చేసి "వెళ్ళి పోదాం," అన్నది జ్యోత్స్న.

ఆమె కంఠంలో తడి అతని మనసును తాకింది. ఈ పిక్చర్ వస్తే చూడాలనే యాంగ్జ యిటీ ఆమెలో ఎంత బలంగా ఉందో అతనికి తెలుసు. సాధారణంగా ఆమెకు నచ్చే సినిమాలే అతితక్కువ సంఖ్యలో ఉంటాయి.

వాటినీ మిస్సవుతే...

"నువ్వు సినిమా చూసి, రిక్షాలో ఇంటి కొచ్చెయ్యి. నేను పాపను తీసికెళ్ళిపోతాను. నువ్వు హాల్లోకెళ్ళి కూచో," అన్నాడు జయరాం.

అది తనులేకుండా అతని దగ్గరుంటే... అతని సహనాన్ని పూర్తిగా తినేస్తుంది. ఈ ఆలోచనతో తనీ సినిమాని ఇహ చూడలేదు.

"ఒద్దు, నేనూ వచ్చేస్తాను." అంటూ అతన్ననుసరించిందామె.

ఇంటికొచ్చి, పాపను నిద్ర పుచ్చేసరికీ రాత్రి, ఒంటి గంటయింది...

తన గుండెల్లో మొహం దాచుకున్న జ్యోత్స్న స్పర్శతో మెకువ వచ్చిన జయరాం ఆమెను అభిమానంగా దగ్గరకు లాక్కున్నాడు. అతని చేతులామె చెంపల్ని నిమురుతుంటే కళ్ళ దగ్గర తడిగా తగిలింది.

"జ్యోత్స్నా... ఏడుస్తున్నావా!" అతని కంఠంలో జాలి, బాధ..

అంతవరకూ అణిచి ఉంచిన దుఃఖం ఉప్పెనలా పొంగిందామెలో...

"ఒక ఫ్రెండ్ లేదు.. ఒక సినిమా లేదు... ఏ విధమైన ఎంటర్టెయిన్మెంట్ లేదు... మనసునిండా సంతోషంలేదు. ఎన్నడో చేసిన నా పాపాలకు ప్రతిఫలంగా.. ఈ నాలుగు గోడల మధ్య పిచ్చి పిల్లతో... ఒంటిరిగా దీని భవిష్యత్తును గూర్చిన వ్యధతో... వర్తమానంలో దీని వేగాన్ని, పిచ్చి బలాన్ని తట్టుకోలేని అవస్థతో... ఛీ! ఏంబతుకండీ నాది!

"ఎన్నాళ్ళిలా? నాకు విముక్తి అనేది లేదు కదూ? అంటూ ఆమె రోదిస్తుంటే ఆర్ద్రంగా, నిస్సహాయంగా చూడసాగాడు జయరాం.

పెళ్లయిన కొత్తల్లో జ్యోత్స్న ఎంత ఉత్సాహంగా ఉండేదో! ఆ వెల్లువలో తనను ముంచి, తేల్చేది.

పాపతో పుట్టిన తమ సమస్యలు దానితో పాటే అంతకన్నా వేగంగా ఎదిగి పోతున్నాయి.

తను ఉద్యోగరీత్యా పగలంతా బయట గడుపుతాడు, మెంటల్గా కూడా వర్రీ తక్కు వనే చెప్పాలి. కానీ జ్యోత్స్న?!

శారీరకంగా, మానసికంగా పాపతో చిత్రహింసలనుభవిస్తోంది.

పాప పుట్టకుండా ఉంటే ఎంత బావుం డేది! అదిలేకుండా ఉంటే జ్యోత్స్న మునుపటిలా....

"ఏమిటీ ఆలోచిస్తున్నారు? పగలంతా ఆఫీస్ వర్క్తో విసిగిపోయి ఇంటికొస్తే.. కనీసం రాత్రయినా మిమ్మల్ని సుఖంగా నిద్ర పోని వ్వటం లేదుకదూ నేను?" అన్నది జ్యోత్స్న నొచ్చుకుంటున్నట్లుగా.

"అది కాదు జ్యోత్స్నా, నేను నీకేం సాయం చెయ్యలేకపోతున్నాను. పాప బాధ్యతంతా నీమీదకి తోసేసి, నేను దర్జాగా..." అంటున్న జయరాం మాటలకు, అడ్డంవస్తూ "అదేంమాట... మీరు మాత్రం ఏంచేస్తారు? ఎవరేం చెప్పినా చేస్తున్నాం... కనపడ్డ ప్రతి డాక్టర్ దగ్గరకు వెడుతున్నాం... దూరాన్నీ, ఖర్చునీ లెక్క చెయ్యకుండా పాపను బాగు చేసుకోటానికి ఎన్ని ఊళ్ళో తిరుగు తున్నాం. ఇంతకన్నా ఏం చెయ్యగలమండీ, ఒక్కోసారి అణుచుకోలేక ఇలా బయట పడు తుంటాను. మీరు పట్టించుకోకండి." అంటూ చెంగుతో మొహాన్ని తుడుచుకుని అతని దగ్గరగా జరిగింది జ్యోత్స్న. ఆమె చెయ్యి లైటుస్విచ్ దగ్గరకెళ్ళింది......

"చీకటిగాఉంది." అన్నాడు జయరాం.

"బల్బు మాడిపోయింది."అన్నదా మే.

"లాంతరువెలిగించ కూడదూ?"

"గ్లాస్ పగిలిపోయింది."

"క్యాండిల్...'''

"అయిపోయాయి."

ఆమె ఆంతర్యం గ్రహించినవాడిలా వ

---

## కొలమువాటులికథ

## భయం... భయం

రైలు మెత్తగా సాగిపోతోంది. ఒక కంపార్టుమెంట్లో నిద్రపోతున్న కవితకు ఉన్నట్టుండి మెలకువ వచ్చింది. ఎదురుగావున్న సీటు వేపు చూసి. ఉలిక్కి పడింది.

అతని చూపులు సూటిగా తనవేపే చూస్తున్నాయి. క్షణం పాటు గుండె కొట్టుకోవడం మానేసింది కవితకు. అతను అలానే చూస్తున్నాడు. ఎక్కుపెట్టిన బాణంలా, అతని చూపులు, తన గుండెలను తడుముతున్నట్టనిపించి, పైట సర్దుకుని. కిటికీలో నుంచి బయటకు చూడడం ప్రారం భించింది బయటంతా చీకటి. కంపార్ట్ మెంట్లో ఉన్న ఇద్దరు ముగ్గురు నిద్ర పోతున్నారు గాఢంగా. ఓరగా మళ్ళీ అతని వైపు చూసింది. కవితలో రక్తప్రసారం పెరిగింది. అతను. అలానే చూస్తున్నాడు. "ఇతనికేమి పిచ్చి పట్టలేదుకదా!" గాభరాగా అనుకుంది. ఓ రెండు నిముషాలాగి మళ్ళీ చూసింది. అతనలానే చూస్తున్నాడు! ఏదో తెలియని భయం మొదలయింది కవితలో. వున్నట్టుండి అతను కదిలాడు. సీటు క్రింద నున్న వాటర్ బాటిల్ తీసి గటగటా నీళ్ళు త్రాగేసాడు. దాన్ని. యథాస్థానంలో పెట్టే శాడు. అతను గుడ్డివాడేమోనని అనుమా నించిన కవిత తన అభిప్రాయం మార్చు కుంది నిద్రపోతున్నట్టు కళ్ళు మూసుకుని ఆలోచించసాగింది. రెండు నిముషా లయ్యాక. మెల్లగా కళ్ళు తెరిచి చూసింది. బాప్రే! అలానే చూస్తున్నాడు. కొంపతీసి ఈ రాత్రి తనను....! తనకు తెల్లవారు ఝాము దాక ఏమీ కాకూడదని మనసులో దేవుణ్ని ప్రార్థించింది. నిద్రపోవడానికి ప్రయత్నించింది. సాధ్యంకాక కిటికీ బయటకు చూడసాగింది అలా ఆమె. అర్ధ గంట మెంటల్ టార్చర్ అనుభవించాక అతని మాటలు విన్పించాయి కవితకు: "ఎక్స్క్యూజ్మీ.... మీకూ-డ నాలాగే నిద్ర రానట్టుంది...." అతనివేపు చూసింది ఆశ్చర్యంగా. "నా దగ్గర మ్యాగజైన్ వుంది. చదువుతారా!" అంటూ ప్రక్క నున్న మ్యాగజైన్ తీశాడు మ్యాగజైన్ అతని చేతుల్లో నుంచి అందుకుంటుండగా ట్యూబ్లైటు వెల్గింది— 'అరె.... ఇతనికి మెల్లకన్ను వున్నట్టుందే' అనుకుంది రిలీఫ్గా!

—పి. ఎస్వీ. రమణ

మౌనంగా ఉండిపోయాడు జయరాం. ఆమె ఇంకా ఏడుస్తోంది. తను చూడటం ఆమెకిష్టం లేదు....

"అమ్మ,వరలక్ష్మివ్రతం చేసుకుంటొాం దండీ, మమ్మల్ని వచ్చి, తాంబూలాంతీసి కెళ్ళ మంది." కుంకుమ భరిణతీసి,బొట్టు పెడుతూ" తప్పకుండా రమ్మంది. అన్నది ఎదురింటి వాళ్ళమ్మాయి.

"పాపతో నాకు వీలవదమ్మా, ఏం అనుకోవద్దను మీ అమ్మగార్ని." అన్నది జ్యోత్స్న.

నిద్రపోతున్న పాపనుచూస్తూ "పాప పడుకుందిగా? ఎదురిల్లేగా..ఒక్కక్షణంలో వచ్చేద్దురుగాని." శుక్రవారం పూట ఆ ఆహ్వానాన్ని తిరస్కరించలేక వాళ్ళింటి కెళ్ళింది జ్యోత్స్న.

ఎప్పుడూ వీధిమొహమైనా సరిగ్గా చూడని జ్యోత్స్న చుట్టూ కుతూహలంగా చేరారు పేరంటాళ్ళు...

ఎంత తప్పించు కొద్దామనుకున్నా...అయిదు నిమిషాలన్నది పదిహేన్నిమిషాలయింది.

పాపలేచిందేమో అనుకుంటూ గబగబా వచ్చింది జ్యోత్స్న.

పాప మంచం మీద లేదు!

ఒళ్ళు ఝల్లుమందామెకు.

వెతుకుతూ వంటగది వేపు వెళ్ళింది.

అక్కడున్నపాపను చూసి నిశ్చేష్టురాల్లా నిలబడి పోయింది జ్యోత్స్న.

వంటిల్లంతా రణరంగంలా భీకరంగా ఉంది. అన్నం గిన్నె నిండా నీళ్ళు. కూర,పప్పు,పచ్చడి కలిసి,సంయుక్తంగా..పాప ఒంపిన నీళ్ళలోల తేలుతున్నాయి. మంచినీళ్ళ బిందెనిండీ కారం... డబ్బాలో మిగిలిన కారాన్ని ఒంటి మీద కూడా పోసుకుని వీరనారిలా నిలబడి, ఇంకా ఏంచెయ్యాలా అని ఆలోచిస్తోందిపాప.

ఒక్కసారి గా ఎంత భీభత్సం చేసి పారేసింది!

జయరాంకు క్యారేజీ పంపాలి. ఇప్పుడీ ఇల్లంతా బాగుచేసి, అన్నం ఒండాలంటే...

భయంతో కళ్ళలో నీళ్ళు తిరిగాయామెకు...

తలుపునానుకుని అసహాయంగా ఏడుస్తున్న జ్యోత్స్న పాప కెవ్వున గుక్క పెట్టి ఏడవటంతో తెలివి తెచ్చుకుని, దాన్ని తీసుకుని బాత్రూంలోకెళ్ళింది. సబ్బుతో స్నానం చేయించి...పౌడర్ వేసి..ఒళ్ళంతా నూనెరాసి...మంటకు ఓర్చు కోలేక పాప ఇల్లెగిరిపోయేలా ఏడుస్తుంటే సముదా

## నాట్య కళాకారుడు ఎం.వి.ఎన్. మూర్తి

సంగీత, సాహిత్య, నాట్య, నాటక కళలు మనిషికి ప్రకృతి ప్రసాదించిన వరాలు. సృజనాత్మకశక్తి నుంచి జీవం పోసుకొన్న ఈ కళలు వంశానుగతంగా సంక్రమిస్తాయనడానికి అనేక ఉదాహరణ లున్నాయి

అటువంటి ఒక ఉదాహరణ యువనాట్య కళాకారుడు ఎం. వి. ఎన్. మూర్తి. ప్రసిద్ధ సినీ రంగస్థల నేపథ్యగాయకుడు మాధవపెద్ది సత్యంగారి కుమారుడు మూర్తి.



వెంపటి చినసత్యంగారి దగ్గర నాట్యవిద్యని అభ్యసించి యెన్నో ప్రదర్శనలు ఇచ్చాడు. ఈ యువ కళాకారుడు 'శ్రీనివాస కళ్యాణం'లో 'పద్మావతి-తిరుమణమ్'లలో శివుడు. "చండాలిక"లో బౌద్ధ భిక్షువు ఆనందుడు "కళ్యాణ రుక్మిణి"లో శిశుపాలుడు పాత్రల్ని, అద్భుతంగా అభినయిస్తాడు. వాటికి నృత్య నిర్దేశకుడు శ్రీ వెంపటి చినసత్యం. ఆయన బృందంతో పాటు అమెరికా పర్యటించి 50 ప్రదర్శనలిచ్చిన మూర్తి ప్రస్తుతం మద్రాసులో కంప్యూటర్ కోర్స్ చేస్తున్నారు.

అటు సాంకేతిక నైపుణ్యం. ఇటు నాట్య కౌశల్యం మేళవించి మూర్తి ముందు ముందు కూచిపూడి నృత్యానికి కొత్త సొబగులు దిద్దాలని ఆశిద్దాం.

యించి నిద్రపుచ్చేసరికి, సాయంత్రం నాలుగు గంటలయింది. సొమ్మసిల్లినట్లు తనూ దాని పక్కన పడుకుని నిద్ర పోయిందామె..

ఆరింటికి ఇంటి కొచ్చాడు జయరాం...

పాపకాలు జ్యోత్స్న నడుంమీద వేసుకు పడుకుంది. ఆమె చెయ్యి పాపమీద ఉంది. ఇద్దరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఇద్దరి బుగ్గలూ కన్నీటి చారికలతో మలినంగా ఉన్నాయి...

వంటగదివేపు వెళ్ళగానే. జరిగిందంతా అర్థమయింది జయరాంకు. అతని మన సామె పట్ల జాలితో నిండిపోయింది.

పాంటు తీసి, లుంగీ కట్టుకుని నిశ్శబ్దంగా వంటింట్లో కెళ్ళాడతను.....

"జ్యోత్స్న.." చెవి దగ్గర అనురాగంగా వినిపించిన , పిలుపుతో చప్పున మెలకువ వచ్చిందామెకు. ఆ కదలికకు పాపకూడా లేచింది.

"రా, అన్నం తిందుగాని. పాపకు నేను తినిపిస్తాను."అన్నాడు జయరాం.

"మధ్యాహ్నం మీకు భోజనం పంపలేదు..."

"పర్లేదు. నేను క్యాంటీన్‌లో తిన్నాను.'

వంటిల్లంతా నీటుగా సర్ది ఉంది. డైనింగ్ టేబులు మీదున్న కంచంలో వేడి వేడి అన్నం, కూరా పొగలు కక్కుతున్నాయి. కరగబెట్టిన నేతి గిన్నె కొంచం పక్కనే ఉంది.

"ఏమిటండీ ఇదంతా...చివరకు మీచేతే..." ఆమె కంఠంలో పొంగిపొరలు తున్న కృతజ్ఞతను గుర్తించినట్లు చూస్తూ "పర్లేదు. అన్నంతిను." అన్నాడతను ఆప్యాయంగా.

అతని అనురాగాన్నయినా తనివితీరా అనుభవించనివ్వకుండా...పాపను గురించినవ్యథ ఆమెను రాహువులా అడ్డుకుంటూ ఉంటుంది.

పాప లేకుండా ఉంటే జ్యోత్స్న ఎంత హాయిగా ఉండేదో! దీనితో ఆమెకు శాంతి లేకుండా పోతుంది." అనుకున్నాడు జయరాం ఎప్పటిలాగే.

* * *

అప్పటికి రెండు రోజుల్నుంచీ పాపకు జ్వరం. విపరీతంగా ఏడుస్తూ "ఇరిటేషన్ అణుచుకోలేని దానిలా ఇల్లంతా కలియ తిరుగుతూ జ్యోత్స్నకు ఊపిరాడనివ్వటం లేదు. పాపని ఎత్తుకుని సముదాయించలేక సతమతమవుతోందామె.

నలిగిపోయినట్టున్న జ్యోత్స్నను చూస్తూ "అన్నం వండకు. హోటల్ నుంచి తెప్పిస్తాను.

పాపను ఏదైనా హోంలో చేర్పిస్తే నయం కదూ జ్యోతి?" అన్నాడు జయరాం.

"అదే నయమనిపిస్తోందండీ, చచ్చిపోతున్నాను దీంతో నాఒంట్లో శక్తి.. నాకున్న ఓర్పు కలిపి ధారపోసినా కూడా నెగ్గలేక పోతున్నాను." విసుగ్గా అన్నది జ్యోత్స్న పాపను దించి, నొప్పిగా ఉన్న కుడి బుజాన్ని ఎడమ చేత్తో బాధగా నొక్కుకుంటూ.

కిందకు దింపగానే మళ్ళీ ఏడుపు మొదలెట్టింది పాప. అప్పుడు జ్యోత్స్న ముఖం చూసిన జయరాం దృఢంగా నిర్ణయించు కున్నాడు పాపను ఖచ్చితంగా ఎక్కడైనా చేర్పించి తీరాలని, "ఇంత టెన్షన్ భరించలేక ఆమె ఇరవై మూడేళ్ళ వయసు అరవై దాటినట్లుగా ఒణికి పోతోంది." అనిపించిందతనికి.

ఒంట్లో బాగుండనప్పుడు పాప తల్లి నొదలి తన దగ్గరక్కూడా రాదు .....

ఏ అర్ధరాత్రి దాటాకో.. పాప నిద్ర పోయాక మాగన్నుగా పడుకున్న జ్యోత్స్న తుళ్ళి పడిలేచింది.

వెక్కివెక్కి ఏడుస్తోంది పాప, ఎక్కడో నొప్పిగా ఉన్నట్లుంది. చెప్పటం చేతకాక మూగగా రోదిస్తున్న పాపను చూస్తూ "ఏమ్మా... నొప్పా? ఎక్కడమ్మా..." అంటూ తన ఒడిలోకి జాలిగా లాక్కుందామె.

"అమ్మా..... అయ్ ..... అమ్మ ... మ్మ... మ్మా..." అంటూ కొట్టుకుంటోంది పాప.

కడుపులో చెయ్యిపెట్టి దేవినట్లయింది జ్యోత్స్నకు.

'అది మాత్రం ఏం సుఖపడుతోంది? బాధను పైకి చెప్పుకోలేదు... నోరు తెరచి ఇదికావాలని అడగలేదు.. నిరంతరం వేధించే ఇరిటేషన్ నుంచి తప్పించుకోలేదు...

ఆమె చెయ్యి ఆప్యాయంగా పాపను స్పృశిస్తోంది.

అది ఏడుపు ఆపటంలేదు....

డాక్టర్ వచ్చాడు.....

తెల్లవార్లూ తల్లి చేతుల్లో కొట్టుకొని కొట్టుకొని, తెల్లగా తెల్లారాక ఆమె ఒడిలోనే కన్నుమూసింది పాప... పాపపోయింది!

"నిజమా! నిజంగానే! నో!" పిచ్చిదానిలా ఏడుస్తూ పాపనివ్వనని మొరాయిస్తున్న జ్యోత్స్న చేతుల మధ్య నుంచి పాపను తీసికెళ్ళటానికి చాలా కష్టపడాల్సొచ్చింది జయరాం.

"ఇది నేనులేకపోతే ఉండలేదండీ! దీనికి ఓర్పుగా అన్నీ ఎవరు చూస్తారు? నోరు తెరచి ఏదీకావాలని అడగలేని పిచ్చితల్లి! ఎక్కడో చేర్పిస్తానన్నానని.. నా మీద అలిగి తనే వెళ్ళిపోయిందా?

"దీన్ని నేనెక్కడా చేర్పించనండీ. అది నాతోనే ఉంటుంది ఎవరికీ ఇవ్వను." పాపను గుండెలకదుముకుని, హిస్టీరిక్‌గా ఏడుస్తున్న జ్యోత్స్న నుంచి పాప డెడ్‌బాడీని బలవంతంగా లాక్కోవాలిసొచ్చింది.

పాపపోయింది ....

జయరాం తట్టుకోగలిగాడు.

జ్యోత్స్న మతిలేని దానిలా తయారయింది...

అదిలేకుండా నేనుండలేను. ఏపని చేస్తున్నా... అది వచ్చిమీద పడుతున్నట్లే ఉంది... "అంటూ... మంచం మీద పడుకుని, పక్కనపాపలేదని ఉలిక్కిపడిలేస్తూ... ఏదైనా శబ్దం కాగానే "అయ్యో ! పాప ఏదో పాడుచేసినట్లుంది. "అంటూ లోపలికి పరిగెత్తి, చిన్నబోయిన ముఖంతో తిరిగొస్తూ......

"సినిమాకా ? పాపచూడనిస్తుందా ? " అనేసి " ఓహ్... అది లేదుకదూ... " అంటూ విషాదంగా మారిపోయి "సినిమాకు రాను, రావాలని లేదు. నేను... నేనుచూడలేను". అరిటున్న జ్యోత్స్నను మూఢుడిలా చూస్తున్నాడు జయరాం......

తెరలు తెరలుగా...కథలు కథలుగా పాప అల్లరికి తన ఊహను కూడా జోడించి, అది ఎలా ఉండేదో, ఏంచేసేదో అపురూపంగా చెపుతూ...

ప్రతి క్షణం "పాపా...పాపా..." అంటూ అప్రయత్నంగా, అలవాటుగా పిలుస్తూ...మరుక్షణం విషాదంగా మారిపోయే జ్యోత్స్నను అనునయించాలని జయరాం చేస్తున్న ప్రయత్నాల్లో ఒక్కటి కూడా ఫలించటం లేదు.

తన అంచనా ఎంత తప్పు!

ఆమె ఒక తల్లి !

తల్లి మనసు ఎంత విశాలంగా"శాంతంగా" చల్లగా ఉంటుంది.

తన సంతానం పిచ్చిదయినా, వెర్రిదయినా, మంచిదయినా సమానంగా భరించగల ఓర్పు ఒక తల్లికి మాత్రమే ఉంటుంది.

తన గుండెలను నిరంతరం తొక్కుతూ తిరగే సమస్త సృష్టినీ భరించగల భూదేవిని తిరిగి ఒక్క తల్లిలో మాత్రమే చూడగలం......

"మాతృ దేవోభవ !" అనేసూక్తికి అక్షరాలా న్యాయం చేకూర్చగలిగేది ఆమె ఒక్కతే ! షీ ఈజ్ గ్రేట్ ! టూ గ్రేట్ !" అనుకుంటున్నాడు జయరాం......

*

## సూక్తి సుధ

**సంత్యజ్య సర్వకార్యాణి**
**మిత్రార్థే యోనువర్తతే**
**సంభ్రమాద్ధి కృతోత్సాహ**
**స్సోపదైర్నావరుధ్యతే॥**

**సుఖాలు అన్నింటిని వదులుకొని స్నేహితునికై, అతని కార్యసాఫల్యానికై యెంతో ఉత్సాహంతో ఆదరంగా వ్యవహరించే వారికి యెలాంటి ఆపదలు రావు.**

